## ప్రజాపాలన విజయోత్సవాలను విజయవంతం చేయాలి





# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 01 డిసెంబరు, 2024 | పేజీలు : 07


# రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** భారత రాజ్యాం గం ప్రపంచంలోనే అత్యంత పటిష్ఠమైనదని, రాజ్యాంగ పరిరక్షణ అందరి సమిష్టి బాధ్యత అని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక అన్నారు. శనివారం హనుమకొండలోని స్థానిక కాకతీయ హరిత హోటల్ లో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) రాష్ట్ర రెండవ మహాసభలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. తొలుత మహాసభల ప్రాంగణంలో ఐఏఎల్ రాష్ట్ర అధ్యక్షులు పొట్ల మాధవరావు ఐఏఎల్ పతాకావిష్కరణ చేశారు. అనంతరం ప్రారంభమైన రాష్ట్ర మహాసభలకు ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా తెలంగాణ హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక హాజరయ్యారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం ఉద్దేశాలు అనే అంశంపై జస్టిస్ నగేష్ బీమపాక మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు, త్యాగాల ఫలితంగా మనకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యం సిద్ధించాయని, ఎంతో మంది మహానుభావులు దేశాన్ని, రాజ్యాంగాన్ని ముందుకు నడిపించారని అన్నారు. మన దేశ రాజ్యాంగం 75 ఏళ్లు గడిచినా పటిష్ఠంగా ఉందని, సాంఘిక, ఆర్థిక, సామాజిక, రాజకీయ న్యాయం లక్ష్యాలుగా నమ్మకం, విశ్వాసం, వ్యక్తి స్వేచ్ఛ మన రాజ్యాంగం గొప్పతనం అన్నారు. రాజ్యాంగం అమలులో కొన్ని వైఫల్యాలు ఉన్నప్పటికీ మెజారిటీ ప్రజల హక్కులను కాపాడుతున్నదన్నారు. రాజ్యాంగం పీఠికలో ఉన్న లక్ష్యాలను అమలు, అందరికీ సమాన హక్కులు అందించడంలో సమస్యలను అధిగమిస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగంలో అంతర్లీనంగా ఉన్న అనేక హక్కులు, విశ్వాసాలను గుర్తించనపుడే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, వాటి పరిరక్షణలో న్యాయవాదులు ముందంజలో ఉండాలన్నారు. అలాగే దేశ పౌరులుగా మనం హక్కులతో పాటు మన బాధ్యతలను కూడా గుర్తెరగాలని సూచించారు. సోషల్ మీడియా వచ్చిన తరువాత ఏ వ్యక్తి వ్యక్తిగత జీవితం తన చేతిలో లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరు ఎవరి గురించి ఏదైనా మాట్లాడవచ్చుననే స్థాయికి భావ ప్రకటన స్వేచ్ఛ చేరుకుందన్నారు. ప్రజలు తమ హక్కులనే గుర్తిస్తున్నారు కాని, బాధ్యతలను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి వారు ఏమిచ్చారోనని ఆలోచించకుండా దేశం తనకేం ఇచ్చిందని ఆశిస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో రాజ్యాంగం పరిరక్షణకు, ప్రజల హక్కుల రక్షణ కొరకు న్యాయవాదులు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని సూచించారు. మహాసభలలో తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ ఏ. నరసింహా రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఐఏఎల్ ప్రతిష్టాత్మక సంస్థ అని, ఎంతోమంది పోరాటాల ఫలితంగా ఏర్పడిందని, ఈ మహాసభలలో న్యాయవాదుల సమస్యలపై చర్చించి తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి రాష్ట్ర బార్ కౌన్సిల్ కృషి చేస్తుందని అన్నారు ఈ సందర్భంగా ఇండియన్ లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర అధ్యక్షుడు కొల్లి సత్యనారాయణ మహాసభలలో సౌహార్ద సందేశం ఇస్తూ న్యాయవాదుల సమస్యల పై రానున్న రోజుల్లో కలిసి ముందుకు సాగుతామన్నారు. ఈ మహాసభల్లో ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి సిహెచ్ మురళీధర, రాష్ట్ర అధ్యక్షులు పొట్ల మాధవరావు, రిసెప్షన్ కమిటీ చైర్మన్, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్, ఐఏఎల్ నాయకులు, న్యాయవాదులు ఏవి. క్రిష్ణారావు, బొమ్మ గాని శ్రీనివాస్, ఉదయ్ భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి బీమనాథ్ శ్రీనివాస్, ఐయిప్సో జాతీయ కార్యదర్శి కేవిఎల్, హనుమకొండ, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. రమేష్ బాబు, జీవన్ గౌడ్, ఐఏఎల్ నాయకులు ఎం. ఆది రెడ్డి, జయ శ్రీనివాస్, ఓరుగంటి శేషగిరిరావు, మాధవరావు, లతీఫ్, రాములు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాసభలలో ఇటీవల ఏఐబీఈ పరీక్షలలో ముందంజలో నిలిచిన ఐదుగురిని జస్టిస్ నగేష్ బీమపాక శాలువాతో సత్కరించి క్రిమినల్ లా పుస్తకాలను అందజేశారు.






# డేటా ఎంట్రీ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** డేటా ఎంట్రీ ప్రక్రియను సజావుగా నిర్వయించాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అదేశించారు. శనివారం ఎవరెవరు ఎన్ని ఫారంలు నమోదు చేశారు అనే దానిపై అడిగి తెలుసుకున్నారు. కలెక్టరేట్ కార్యాలయంలోని జీ6, జీ5 ఎల్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన సర్వే డేగా ఆన్‌లైన్ కంప్యూటరీకరణ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను డేటాను నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలని, ప్రతి కుటుంభ సమగ్ర వివరాలు నమోదు చేయాలన్నారు.

**ఈవిఎం గోదాంలను పరిశీలించిన కలెక్టర్**

ప్రతి నెల పరీక్షలనో భాగంగా శనివారం కలెక్టర్ రిజ్వాన బాష షేక్ జనగామ సమగ్ర జిల్లా కార్యాలయం సముదాయంలో ఉన్న ఈవిఎం గోదాంలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భద్రతా నమోదు పుస్తకం, సిసి కెమెరాల పనితీరు, మంటల నియంత్రణ, పద్దతలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జనగామ ఆర్‌డిఓ గోపిరాం, ఎన్నికల విభాగం సూపరిండెంట్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకంకు ధరఖాస్తు చేసుకోవాలి**

ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకం కింద ఉపకార వేతనాలకు ఆన్‌లైన్ ద్రాఆ ధరఖాస్తు చేసుకోవాలని జనగామ జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి బి రవీందర్ తెలిపారు. శనివారం ఆయనొక ప్రకటన చేస్తూ విద్యార్థులు ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకంను వినియోగించుకోవాలని సూచించారు.పై చదువుల కోసం అమెరికా, కెనడా, లండన్, ప్రాన్స్, జర్మనీ, జపాన్, దక్షిణ కోరియా, సింగపూర్, ఆ స్ట్రేలియా, న్యూజిలాండ్‌లో విద్య అభ్యసించే వారికి ముఖ్యమంత్రి సహాయ పథకం వర్తిస్తుందన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తేనే గుర్తింపు

### జిల్లా కలెక్టర్ క్రాంతివల్లూరు



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధిః** ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తేనే గుర్తింపు అని శిక్షణ సివిల్ సర్వీసెస్ అధికారుల వీడ్కోలు సభలో జిల్లా కలెక్టర్ క్రాంతివల్లూరు అన్నారు. ఎంసిహెచ్ ఆర్‌డి ద్వార జిల్లా కు వచ్చిన 30 మంది శిక్షణ సివిల్ సర్వీసెస్ అధికారులు జిల్లాలోని వివిధ కొన్ని రోజులుగా ఆరు బృందాలు వారి ఏర్పడి శిక్షణలో పాల్గొన్నారు. వీరిశిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా శనివారం సంగారెడ్డి కలెక్టర్ లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు క్రాంతి సివిల్‌సర్వీసెస్ అదికారులను ఉద్దేశించి మాట్లాడారు. ట్రైనీ అధికారులు క్షేత్ర స్థాయి పర్యటల అనుభవాలను అర్థం చేసుకోవడం ,వాటి ద్వారా జిల్లాలో అవసరమైన మార్పులను ఆవిష్కరించడం ప్రదాన లక్ష్యంగా పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి ముఖ్య ప్రాదాన్యత అంశాలను తెలియజేశారు. వనరుల ,వినియోగం సంక్షేమ పథకాల అమలు గ్రామీణ పట్టణాభివృద్ధి కోసం ప్రభుత్వం త్రీసుకుంటన్న చర్యల గురించి వివరించారు. సివిల్ సర్వీసెస్ అధికారులు క్షేత్ర స్థాయిలో జరిగే ప్రతి విషయంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో సివిల్,సర్వీసెస్, అధికారులు కీలకపాత్ర వహించాలని తెలిపారు. జిల్లాలో జరుగుతున్న అబివృద్ది కార్యక్రమాలకు అధికారులకు కలెక్టర్ వివరించి జిల్లాలో వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో అంన్వాడీ కేంద్రాలు ,మహిళా శక్తి సంఘాలు, సంక్షేమ గురుకుల పాఠశాలనుబస్తీ దవఖానాలు మున్సిపాలిటీ డంప్ యార్డులు వివిధ అంశాలపై శిక్షణ కార్యక్రమంలో భాగంగా సివిల్ సర్వీసెస్ అధికారులు తమ అనుభవాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పిడి డిఆర్డీఏ,జ్యోతి జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండలో విద్యాకమిషన్ సభ్యులు విశ్వేశ్వర రావు పర్యటన



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర విద్యా కమిషన్ మెంబర్ విశ్వేశ్వరరావు హనుమకొండ జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాలలోని పరిస్థితులను అధ్యయనం చేయుటకు వచ్చారు. అధ్యయనంలో భాగంగా కలెక్టరేట్లో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ను అధికారులను వసతి గృహాలలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.వసతి గృహాలలో పిల్లలకు శుభ్రంగాను, పదార్థాలను నిల్వ ఉండే పరిస్థితులను, తాగునీరు, వంట వండేటప్పుడు తీసుకుంటున్న జాగ్రత్తలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా మెరుగ్గా ఉండటానికి ఏ చర్యలు తీసుకోవాలని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వంట మొత్తం చాలా వసతి గృహాలలో కట్టెల పొయ్యి మీదనే చేస్తున్నట్లు, ప్రత్యేకమైన వంట గదిని ఏర్పాటు చేయాలని, వంట గ్యాస్ సౌకర్యాన్ని కల్పించాలని అధికారులు సూచించారు. కలెక్టర్ వసతిగృహాలలోని పరిస్థితులను విద్యా కమిషన్ మెంబర్ కు సవివరంగా వివరించారు. హాస్టల్స్ లోని ఫుడ్ కమిటీలలో విద్యార్థులను కూడా మెంబర్గా నియమించి నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి రామిరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మురళీధర్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శ్రీలత,జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ప్రేమ కళ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.అనంతరం జిల్లాలోని దామెరలో గల గురుకుల బాలుర ఎస్టీ వసతి గృహాన్ని ఆయన పరిశీలించారు.

# బాలమల్లేష్ మృతి పట్ల సిపిఐ సంతాపం



**ప్రజాపక్షం/– హనుమకొండ :** సిపిఐ రాష్ట్ర సహాయ కార్య దర్శి ఎన్.బాల మల్లేష్ శని వారం గుండెపో టుతో అకస్మిక మృతి చెందగా ఆయ న మృతి పట్ల పలువురు సిపిఐ,ప్రజా సంఘాల నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం తెలిపిన వారిలో సిపిఐ రాష్ట్ర సహా య కార్యదర్శి తక్కళ్ల పల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.విజయసారధి, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, జిల్లా పార్టీ కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్, ఎన్ అశోక్ స్టాలిన్, సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రి,జిల్లా సహాయ కార్యదర్శులు మద్దె ల ఎల్లేష్, తోట బిక్షపతి, టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, ఐఎఎల్ నాయకులు తాటి జనార్దన్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు కివి స్కూల్ విద్యార్థి ఎంపిక

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** విద్యార్థుల్లో సైన్స్ పట్ల సృజనాత్మకతను వెలికి తీయడానికి ప్రతీ సంవత్సరం నిర్వహించే విద్యా వైజ్ఞానిక ప్రదర్శన సైన్స్ ఫెయిర్ ఈనెల 26, 27, 28 వరకు నర్సంపేటలోని శివాని పబ్లిక్ స్కూల్ జరిగిన విషయం తెలిసిందే. ఇందులో ఎస్ఆర్ ఆర్ తోటలోని కివి పబ్లిక్ స్కూల్ విద్యార్థిని సల్ల వినూత్న గైడ్ టీచర్ మండల రమేశ్‌బాబు పర్య వేక్షణలో లైట్‌పైపు అనే అంశాన్ని ప్రదర్శిం చారు. ఈ ఎగ్జిబిట్‌ను రాష్ట్రస్థాయిలో జరిగే వై జ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని వినూత్నకు డీఈఓ జ్ఞానేశ్వర్ సర్టిఫికెట్‌తోపాటు మెమెంటోను అందచేశారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన అభి నందన కార్యక్రమంలో విద్యార్థి, గైడ్ టీచర్, సైన్స్ టీచర్ దివ్యను పాఠశాల ప్రిన్సిపాల్ దాసి సతీష్, వైస్ ప్రిన్సిపాల్ అన్న దేవర ప్రవీణ్‌కు మార్, ఉపాధ్యాయులు అభినందించారు.

# పటేల్ విగ్రహం వద్ద రవీందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** తెలంగాణ కాట న్ అసోసియేషన్ అధ్యక్షు, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మి నేని రవీందర్‌రెడ్డి గుజరాత్ రాష్ట్ర పర్యటనలో భాగంగా నర్మదా నది తీరంలో ప్రపంచంలోనే అత్యంత ఎత్తుగా, ఐక్యతకు మారుపేరుగా నిలిచి భారతదేశ స్వాతంత్ర పోరాటంలో మొదటి హోమ్ మినిస్టర్‌గా పనిచేస్తూ సుమారు 565 రాజుల సంస్థానాలను భారతావనిలో విలీనం చేసిన ఉక్కు మనిషిగా పేరొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్మారకార్థం నిర్మిం చిన యూనిటీ విగ్రహాన్ని శనివారం సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. నది తీరంలో నిర్మించిన స్టాచు ఆఫ్ యూనిటీ అత్యంత ఆహ్లాదకరమైన వాతావర ణంలో ఎంతో ఆకర్షణీయంగా నిర్మించడం వల్ల ప్రపంచ వ్యాప్త పర్యాటకులను ఆకర్షిస్తుం దని, ఇలాంటి చారిత్రాత్మక విశేషాలను వివ రిస్తూ అభివృద్ధి చేసిన పర్యాటక ప్రదేశాలు చారిత్రాత్మకంగా నిలిస్తూ మరపురానివిగా భారతావనికి వన్నె తెస్తున్నవని రవీందర్‌రెడ్డి అన్నారు.

# హసన్‌పర్తి మండలంలో రైతుల సంబరాలు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** వర్ధన్నపేట ఎ మ్మెల్యే, విశ్రాంత ఐ.పి.ఎస్ అధికారి కే ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కాం గ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి ఆధ్వర్యంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల రైతులు సీఎం రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేశారు. దేశా నికి అన్నం పెట్టే రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యంగా ,ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీతో పాటు, రైతు పండించిన ప్రతి సన్న వడ్లకు క్వింటాలు కు 500 రూపాయలు బోనస్ రైతుల అకౌంట్ లో జమ అయినందున రైతు సంక్షేమమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళ్తున్నందుకు తెలంగాణలో ప్రతి రైతు పండగ వాతావరణంతో సంతోషంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో హసన్ పర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తంగే ళ్లపల్లి తిరుపతి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వట్టే శ్రీనివాసరెడ్డి , పెదపల్లి సొసైటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జాడి రాజీవ్ గాంధీ, గౌరీ రాజిరెడ్డి, పల్లె దయాకర్ కాంగ్రెస్ నాయకులు బుర్ర సారంగపాణి, కనపర్తి కిరణ్ , రేణిగుంట్ల అశోక్, వీసం సురేందర్ రెడ్డి, ఎర్ర ప్రకాష్ , ఎల్లాపూర్ కిసాన్ సెల్ అధ్యక్షులు బొద్దిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, వీరబోయిన తిరుపతి, పెదపల్లి రవి, చంటి రెడ్డి, కుమార్ , గోవర్ధన్, బుచ్చిరెడ్డి , పెద్ద ఎత్తున రైతులు తది తరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# ఎస్ఐకి ఘన సన్మానం



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధిః** ములుగు పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న ఎం కరు ణాకర్‌రావును పదవి విరమణ పొందుతున్న సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్‌పి డాక్టర్ శబరీష్ ఐపిఎస్ ఘనంగా సత్కరించి వారు పోలీస్‌శాఖకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్‌శాఖలో 41 సంవత్స రాల పాటు సేవలందిస్తూ పదవి విరమణ పొందడం అభినందనీయమన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజమని, పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు డిఎస్‌పి రవీందర్, ములుగు సిఐ శంకర్, ములుగు ఎస్ఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ లక్ష్మారెడ్డి, సిబ్బంది, పదవి విరామం పొందుతున్న అధికారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కార్తీక దీప మహోత్సవానికి శ్రీకారం



**ప్రజాపక్షం/గజ్వేల్:** కార్తీక దీపోత్సవం పురస్కరించుకొని వర్గల్ శ్రీ విద్యాదరి క్షేత్రంలో గురు మదనానంద పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామీజీ మహోత్సవానికి అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా జగన్మాత శ్రీ విద్యాధరి అమ్మవారు, శ్రీ చంద్రమౌళీశ్వర క్షేత్రాలలో స్వామీజీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు శ్రీ గణపతి పూజ, శ్రీ మహన్యాస పారాయణం, రుద్రాభి షేకం, అన్నపూజ తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ముఖ్యంగా లోక కళ్యాణార్థమై క్షేత్రంలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక, పుణ్యకార్యాల ఫలాలు ప్రతి ఒక్కరికి అందుతాయని, కనులారా వీక్షి స్తున్న భక్తులపై అమ్మవారి కృపాకటాక్షాలు ఉంటాయని, కార్యక్రమాల విజయవంతానికి అన్ని రకాల సహకరి స్తున్న దాతలు, ఆలయ కమిటీ సభ్యులపై శ్రీ పార్వతీ పరమేశ్వరుల అనుగ్రహం ఉంటుందని స్పష్టం చేశారు.

# 30 అడుగుల భారీ శివలింగం వేసిన రామకోటి రామరాజు



**ప్రజాపక్షం/గజ్వేల్:** కార్తీకమాసం చివరిరోజు సంద ర్భంగా గజ్వేల్ పురాతన శ్రీ సీత రామాలయంలో శ్రీ వాసవి యూత్ ఆధ్వర్యంలో దీపోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ పర్వదిన సందర్భంగా 30 అడుగుల భారీ శివ లింగాన్ని అద్భుతంగా చిత్రించిన శ్రీరామకోటి భక్త సమాజం అధ్యక్షులు రామకోటి రామ రాజును మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం 30 అడుగుల శివలింగాన్ని తిలకించి రామ కోటి రామరాజు కళా నైపుణ్యం అమోఘమని వారు కొనియాడారు. ఆధ్యాత్మక కళ అనేది అందరికీ రాదని, ఈ విధంగా కళ రూపకంగా సేవ చేసుకోవడం అయన భక్తికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నవీన్ గుప్త, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జగ్గయ్య గారి శేఖర్ గుప్త, కొండ పోచమ్మ ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ గుప్త, వైశ్య సంఘం నంగునూరు సత్యనారాయణ గుప్త, సిద్ధి బిక్షపతి గుప్త, అత్తెల్లి లక్ష్మయ్య గుప్త, గంగిశెట్టి వెంకటేశం గుప్త తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు,రగ్గుల పంపిణీ




**ప్రజాపక్షం/మంగపేటః** మంగపేట మండలం మారుమూల అటవీ ప్రాంతం కొత్తూరు, మొట్లగూడెం గ్రామ పంచాయతీ హాబిటేషన్ రేకులగూడెం పూర్తిగా ఆదివాసీ గ్రామం రేకులగూడెం చుట్టు దట్టమైన అడ వితో పచ్చని చెట్లతో కూడుకున్న గ్రామం చలి కాలం కావున చలికి ఇబ్బంది పడకుండా గిరి జనులు ఉండాలని సుమారు 75 పేద గిరిజన కుటుంబాలకు లయన్స్ క్లబ్ సికింద్రబాద్ వివే కానందపురం వారి ఆధ్వర్యంలో దుప్పట్లు రగ్గులు, బట్టలు లైన్ పింగళి నాగరాజు గిరి జన కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో మంగపేట మండలం ఆర్యవైశ్య సంఘం అధ్య క్షులు సిద్దంశెట్టి కనకారావు, ప్రధాన కార్యదర్శి అనం తుల రవి గుప్తా, కోశాధికారి సింగిరికొండ శ్రీనివాస్, సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

# ఉచితంగా షుగర్ పరీక్షలు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** లయన్ క్లబ్ ఆఫ్ హసన్ పర్తి ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ వైద్య శిబిరం క్లబ్ అధ్యక్షుడు ఇను ముల కృపాకర్ ఆధ్వ ర్యంలో గ్రేటర్ వరంగల్ 1వ డివిజన్ ఎర్రగట్టు గుట్ట ప్రాంతంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం దగ్గర నిర్వహించి పరీక్షలు నిర్వ మించారు. ఈ కార్యక్రమానికి రీజియన్ ఛైర్ పర్సన్ జన్నపురెడ్డి రాజిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. లయన్స్ జాఇల్లా 320ఎఫ్ పిలుపు మేరకు నవంబరు నెల మొత్తం ఉచిత మధుమేహ వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా లయన్స్ క్లబ్ హసన్‌పర్తి 30 రోజులు వైద్య పరీక్షలు వివిధ ప్రాంతాల్లో నిర్వహి స్తుందన్నారు. ఇప్పటి వరకు సుమారు 2000 మందికి వైద్య పరీ క్షలు నిర్వహించినట్లు తెలిపారు. త్వరలో ఉచిత కంటి, న్యూరో వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దీవి అజిత్‌కుమార్, 66వ డివిజన్ కార్పోరేటర్ శివకుమార్, జోన్ ఛైర్మన్ లయన్ భాస్కర్‌రావు, డాక్టర్ గౌరిశెట్టి సత్యనారాయణ, గోపాజు యాదగిరి, బొల్లి శ్రీనివాస్, మార్గం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం చేసిన బిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన దండు రామనర్సయ్య, సోమలచ్చమ్మ అనారో గ్యంతో మృతిచెందగా వారి భౌతిక దేహాలకు, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్లబోయిన గిరి యాదవ్, మండల పార్టీ ప్రదాన కార్యదర్శి చింత రవి నివాళులు అర్పించి చెరో రూ.3వేల ఆర్థిక సహాయం అందజేశారు. నివాళులు అర్పించిన వారిలో గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి మహేష్, మాజీ సర్పంచ్‌లు బిళ్ల యాద వరెడ్డి, చింత సోమయ్య, సీనియర్ నాయకులు మల్లేష్, లక్ష్మ య్య, పాషా, నర్సింహులు, మల్లేష్, యాకయ్య, రమేష్, పరుశరాములు, తదితరులున్నారు.

# హిందూ చైతన్య యాత్ర

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండల కేంద్రంలో ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో హిందూ చైతన్య రథయాత్ర శనివారం కొనసా గింది. ఇంటింటికి మంగళహారుతలతో స్వాగతం పలికి శివాల యంలో అర్చకుడు పెద్దాపురం వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మజాగరణ సమితి జిల్లా అధ్యక్షుడు జివిలికపల్లి సత్యనారాయణ, ప్రతినిధులు కొత్త నూరి లక్ష్మి నారాయణ, నెల్లుట్ల జగదీశ్వర్ రెడ్డి, పూసుకోరి సోమే శ్వర రావు, వద్లూరి రాజశేఖర్, సోమిరెడ్డి, గంగరాజు, తదితరులు న్నారు.

# అన్ని దానాలలో కన్నా అన్నదానం మిన్న

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** అన్ని దానాలలో కన్నా అన్నదానం మిన్న అని ఆర్యవైశ్యులు అన్నారు. మండల కేంద్రంలో ఆర్యవైశ్య సం ఘం ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించ డం జరిగింది. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకు లు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అంటేనే సేవారంగంలో ముందుం టారని, ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నా రు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి శ్రవణ్‌కు మార్, ఆర్యవైశ్య సంఘం నాయకులు దాంశెట్టి రామయ్య, దాం శెట్టి సోమేశ్వర్, బోనగిరి నాగరాజు, బిల్దె హరిశంకర్, పూర్ణచంద్ర, దొడ్డ రాజు, పట్టూరి రవి, ప్రశాంత్ పాల్గొన్నారు.

# మండల స్థాయి మ్యాథ్స్ టెస్ట్‌లో తమ్మడపల్లి (జి) విద్యార్థిని ప్రతిభ



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశా లలో నిర్వహించిన మండల స్థాయి మ్యాథ్స్ టెస్ట్‌లో మండలంలోని తమ్మడపల్లి జీ ఉన్నత పాఠశాల విద్యార్థిని చిలువేరు మౌన శ్రీ ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతిని అందుకుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు, తమ్మడపల్లి జి పాఠ శాల ప్రధానోపాధ్యాయులు కె సీతారామయ్య, ఉపాధ్యాయ బృదం, విద్యార్థులు అభినందించారు.

## జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్‌కు వినతిపత్రం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** కరెన్సీపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని కోరుతూ జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రాంచందర్‌ని జేరిపోతుల పరుశరామ్ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పరుశరామ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఫోటోను కరెన్సీనోట్లపై ముద్రించాలని జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్‌ను కోరగా ఈ అంశంపై రాష్ట్రపతికి లేఖ ద్వారా కోరతామని కమిషన్ మెంబర్ హామీ ఇచ్చారన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మహర్షి విద్యార్థినులు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని చెన్నూర్ గ్రామంలోని మహర్షి విద్యామందిర్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వి అంకిత, ఎ పూజలు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం పి వెంకటచారి, కరెస్పాండెంట్ జి నరేందర్‌రెడ్డిలు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న వి అంకిత 12 సంవత్సరాల విభాగంలో 400 మీటర్లు, 5వ తరగతి చదువుతున్న ఎ పూజ 10 సంవత్సరాల విభాగంలో 100 మీటర్ల పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. ఈ విద్యార్థినులు 10వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ డిసెంబర్ 1న మంచిర్యాలలో జరిగే 10వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినులను పలువురు అభినందించారు.

## శ్రీరామచంద్ర స్వామి ఆలయానికి బియ్యం పంపిణీ

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయానికి మహా నైవేద్యం కోసం పుట్ట పద్మ సంపత్ దంపతులు 50 కేజీల బియ్యాన్ని అదేవిధంగా అఖిల్ రైస్ దుకాణం బుక్క విజయ శ్రీనివాస్ దంపతులు స్వామివారికి నిత్యం అర్చన కొరకు కొబ్బరి కాయలను అదేవిధంగా యాంసాని రమాదేవి రాజన్న స్వామివారికి ధూప దీప నైవేద్యం కింద 25 కేజీలు బియ్యం ఆలయ కమిటీ అధ్యక్షుడు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్‌కు అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

## జనసభను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/టేకుమట్ల :** వరంగల్ నగరంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ పీపుల్స్ మార్చ్ జనసభ కరపత్రాలను మండలం అశిరెడ్డిపల్లి గ్రామంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ భూపాలపల్లి జిల్లా సభ్యులు కసరవేణి కుమార్ అవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయాన మాట్లాడుతూ దేశంలో ఒక రకంగా ఎమర్జెన్సీ అమలవుతున్న పరిస్థితి ఫాసిస్టుశక్తుల ప్రమాదం పెరుగుతుంది పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజల ఆకాంక్షలు నేరవేరలేదన్నారు.ఈ నేపథ్యంలో వరంగల్ నగరంలో జనసభను నిర్వహిస్తున్నట్లు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయాన కోరారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గోన్నారు. బండారి రాజు,జుట్టి రఘు,బండారి రాజయ్య,జెట్టి చిన్న రాజయ్య,మధునయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి వ్యాప్తంగా నెల రోజుల పాటు 30,30(ఎ) పోలీసు యాక్ట్ అమలు



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30,30(ఎ) పోలీసు యాక్ట్ అమలులో ఉన్నట్లు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. వీరు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల లపాటు ( డిసెంబర్ 1వ తేది నుండి 31 తేది వరకు ) 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని తెలిపారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు ,ప్రజాప్రతినిధులు , ధర్నాలు ,రస్తారోకోలు ,నిరసనలు ,ర్యాలీలు ,పబ్లిక్ మీటింగ్ లు సభలు సమావేశాలు నిర్వహించరాదని శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్ట కూడదన్నారు. జిల్లా ప్రజలు ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిదిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

## పశువుల పెంపక పోషణలో పాడి రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/పాపన్నపేట:** పాడి రైతులు తమ పశువుల పెంపకం పోషణ లో తగు జాగ్రతలు తీసుకోవాలని పాపన్నపేట మండల పశువైద్యాదికారి డాక్టర్ సౌమ్య రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని నాగ్సన్‌పల్లి లో జిల్లా పశుఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక గర్భస్త పరీక్షలు నిర్వహించి తగిన, మందులు అందజేశారు. ఈ సందర్భంగా వారు రైతులకు పశుపోషణ పై అవగాహనా కల్పించారు. పాడి పశువులు పెయ్యాలు సకాలంలో ఎదకు వచ్చేలా, చుడి కట్టేలా చూడాలని అన్నారు. ప్రతీ పశువుకు వ్యాధి నిరోధక టీకాలు వేయించు కోవాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా శిభిరంలో 57 పశువులకు గర్భస్థ పరీక్షలు 18 పశువులకు సాధారణ చికిత్సలు11 పశువులకు గర్భాదారణ టీకాలు, 52 దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగార్జున పాటిల్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ సలావుద్దీన్, సతీష్ కుమార్, గోపాల్, శివాజీ, గోపాలమిత్ర సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి, గోపాల మిత్రులు షర్ఫుద్దీన్, సాయిలు, బాలరాజ్, సిబ్బంది యాదయ్య సుధాకర్ పాల్గొన్నారు.

## లయిన్స్ క్లబ్ ఆద్వర్యంలో ఉచిత వైద్య శిభరం




**ప్రజాపక్షం/పటాన్ చెరు :** పటాన్‌చెరు లయిన్స్ క్లబ్‌లో ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. వీరు కాన్సర్ కి సంబందించిన పరీక్షలతో పాటు క్యాన్సర్ ,స్క్రీనింగ్ కంటి పరీక్ష జనరల్ హెల్త్ చెకప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ వైద్య శిభిరం మద్యాహ్నం 2.00 గంటలకు వరకు అందుబాటులో ఉంటుంది. దయచేసి పటాన్చెరు పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లైన్స్ క్లబ్ వారు తెలిపారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



**ప్రజాపక్షం/పాపన్నపేట:** సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రమైన పాపన్నపేటలోని ఎంఆర్‌సి కార్యాలయం ముందు ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులు శనివారం నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది ఐఈఆర్‌పి, ఎంఎస్ ఎస్, పిటిఐ ఉద్యోగులు పాల్గొన్నారు.ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల నూతన కమిటీసమగ్ర శిక్ష ఉద్యోగుల మండల నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి ఎండి పాషా, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు మహేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షులుగా దేవయ్య ఉపాధ్యక్షులుగా సంపత్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బాలలక్ష్మి కోశాధికారిగా నవాజ్ రెడ్డి, సహకార్యదర్శిగా ఏగొండ సభ్యులు సప్న, శ్రీను, దయ శీల తదితరులును ఎన్నుకున్నారు.

# క్రీడలతో శారీరక దారుడ్యం



**ప్రజాపక్షం/అమీన్పూర్ :** క్రీడలతో శారీరకధాఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిదిలోని బీరం గూడ మండే మార్కెట్లో పండు టీం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సీజన్ 8వ రాష్ట్ర స్థాయి మ్యాట్ కబడ్డీ పోటీలను ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా అమీన్పూర్ వేదికగా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం పట్ల నిర్వాభకులను అభినందించారు. విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపోతించుకోవాలన్నారు. స్వతహాగాక్రీడలు అంటే తనకు ఇష్టమని కబడ్డీ అంటే అమిత ఆసిక్తి అన్నారు. నియోజకవర్గ పరిధిలో క్రీడల అభివృద్దికి సంపూర్ణ సహకారం అందిస్తునామని తెలిపారు. కబడ్డీ పోటీలకు రెండు లక్షల రూపాయల సొంత నిధులను అందజేశారు. భవిష్యత్తులోనూ సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, రామచంద్రపురం కార్పోరేటర్ పుష్ప నాగేష్ మాజీ ఎంపీపీ దేవానంద్ ,మాజీ ఎంపిటీసీ కలప్ప చారి ,జాతీయ కబడ్డి క్రీడకారుడు శ్రీనివాస్ రెడ్డి, కబడ్డి సంఘం ప్రతినిధి ఎల్లయ్య, కౌన్సిలర్లు ,కో ఆప్షన్ సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సన్మానం..

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** కేటికె ఓసి3 గనిలొ పదవి విరమణ పొందిన పంప్ ఆపరేటర్ పల్లవేణి స్వామి, సీనియర్ మైనింగ్ సర్దార్, వీరయ్య ట్రామర్ లకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కే ఎల్ పి ఫిట్ సెక్రటరీ లకవత్ శంకర్ ఆధ్వర్యం లో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మదుగాని విజేందర్ హాజరై పదవి విరమణ పొందినవారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారి శేష జీవితం ఆనందంగా జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారు సంగా శ్రీనివాస్, ఆర్గనైజర్ జగత్ రావు, వర్కమెన్ ఇనస్పెక్టర్ హెచ్‌ఓఎం అజయ్, ఎలక్ట్రికల్ సూపర్వైజర్లు హరీష్, రాజ్ నాయక్, టెంపుల్ కమిటీ చైర్మన్ జనగాం శంకర్, మైన్స్ కమిటీ సభ్యులు పల్లి కృష్ణ, మనిసాగర్, కోటి,లింగయ్య, ఏఐటీయూసీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉపాధ్యాయుల సన్మానం

**ప్రజాపక్షం/చిట్యాల:** మండలంలోని నైన్పాక హైస్కూల్, ఉన్నత పాఠశాలలో, ఏడవ తరగతి చదువుతున్న, దొంతుల సనత్ సూర్య అథ్లెటిక్స్ విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికై శనివారం మంచిర్యాలలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనుటకు వెళ్తుండగా, శుక్రవారం జరిగిన గణిత టాలెంట్ పోటీలలో పాఠశాల పదవ తరగతి విద్యార్థిని ధనలక్ష్మి మండల స్థాయిలో ద్వితీయ స్థానంలో ఎంపికై జిల్లా స్థాయికి వెళ్తున్నది. శుక్రవారం జరిగిన జిల్లాస్థాయి వంటల పోటీలలో నైన్ పాక పాఠశాలకు సంబంధించి మధ్యాహ్న భోజన వంటల మహిళా గ్రూపు ప్రథమ స్థానాన్ని గెలుపొందడం ఆనందదాయకమనీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రావుల ఊర్మిల గెలుపొందిన విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాముకుంట్ల తిరుపతి, తిప్పని నాగరాజు ఉపాధ్యాయ బృందం విద్యార్థులందరు పాల్గొన్నారు.

## ప్రపంచ పిక్టోరియల్ ఫోటోగ్రఫీ డే అవార్డు సాధించిన పంతకాని రాజు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన ఫోటో గ్రాఫర్ పంతకాని రాజు ఆదివాసీ జీవన కళా సౌందర్యం పై తీసిన ఫోటో కు పిక్టోరియల్ కళాత్మక ఉత్తమ ఛాయా చిత్రకారుడి అవార్డు అభించింది.డిసెంబర్ 1 వ తేదీ 132వ వరల్డ్ పిక్టోరియల్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా ఉభయ రాష్ట్రాలకు సంబందించి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్ అండ్ ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా సహకారంతో నిర్వహించిన ఫోటో ఫోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా పంతకాని రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీ ఆవరణలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ రాంమ్మోహన్ రావు,ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ గంగాధర్ రావు డిపార్మెంట్ ఆఫ్ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ బాధ్యుడు డాక్టర్ మధుబాబు,కార్యక్రమ సమన్వయకర్త తమ్మ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా మెరిట్ సర్టిఫికెట్ అందుకున్నట్లు వివరించారు.ప్రకృతి సహజమైన జీవన చిత్రాలు రేపటికి ఒక రూపంగా కళాత్మకంగా భద్రపరిచే పిట్రోరియల్ ఫోటోగ్రఫీ అవార్డు రావడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ సందర్భంగా పంతకాని రాజును గ్రామస్థులు అభినందించారు.

## రైతు పండగ సభకు తరలిన రైతులు



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగానిర్వహిస్తున్న మహబూబ్ నగర్ రైతు పండగ సభకు శనివారం అల్లాదుర్గం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శేషారెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లిన రైతులు మండల కిసాన్ అధ్యక్షులు బేతయ్య వివిధ గ్రామాల రైతులు వ్యవసాయ అధికారులు రాజేష్, నవీన్, విఠల్ రావు రైతులు కార్యకర్తలు తదితరులు తరలి వెళ్లారు.

## బాలికల వసతి గృహం ఆకస్మిక తనిఖీ



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జగదేవ్‌పూర్‌లోని ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. శనివారం మండల విద్యాధికారి మాదవరెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు మెడికల్ అధికారి సత్యప్రకాశ్,మండల పంచాయతీ అధికారి ఖాజామొహినొద్దీన్,ఈసి సుధాకర్ హాస్టల్‌ను సందర్శించి మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. అలాగే హాస్టల్ లోని మరుగుదొడ్లు, వంటశాల, స్టోర్ రూంలను పరిశీలించారు. అలాగే మధ్యాహ్న భోజనంకు ఉపయోగించే కూరగాయలు, కిరాణ వస్తువుల నాణ్యతను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కమిటీ సభ్యులు భోజనాలు చేశారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని మండల వనరుల కేంద్రం వద్ద శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎస్ఎస్ఏ సంఘం మండల అధ్యక్షులు దయానంద్, కార్యదర్శి కర్ణాకర్ డిమాండ్ జేశారు. రాష్ట్రంలో 22 వేల మంది సమగ్ర శిక్ష ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అమరణ నిరాహార దీక్షకు దిగుతామని హెచ్చరించారు.

## మెనూ ప్రకారం భోజనం నిర్లక్ష్యం చేయవద్దు



ప్రజాపక్షం/కమలాపూర్: విద్యార్థులకు ప్రతి రోజు అందించే ఆహారాన్ని మెనూ ప్రకారం అందజేయాలని ఎంపిడివో బాబు నిర్వాహకులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మోడల్ స్కూల్ లో మధ్యాహ్న భోజనానికి సిద్ధం చేయబడినటువంటి (భోజనాన్ని) ఆహార పదార్థాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా నాణ్యమైన ఆహారం పిల్లలకు అందించాలని అన్నారు. అనంతరం బాలికల వసతి గృహాన్ని పరిశీలించారు. హాస్టల్ కు సంబంధించిన విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందజేస్తున్నారా... లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు నివాసించే గదులు, పరిసర ప్రాంతాలు గాని శుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. ఈ సందర్భంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ అనిత, బాలికల హాస్టల్ ఇంచార్జీ కేజీబివి ప్రిన్సిపాల్ అర్చన, కేర్ సుమలత, ఏఎన్ఎం రజిత పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం పని చేద్దాం




ప్రజాపక్షం/ నర్సంపేట : డ్రగ్స్ రహిత సమాజం కోసం పని చేద్దామని బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వినర్ శివరాములు, నర్సంపేట ఎస్ఐ అరుణ్‌లు అన్నారు. నర్సంపేట పట్టణంలో బజరంగ్ దళ్ నషముక్త్ భారత్ పేరుతో బజరంగ్ దళ్ 2kకె రన్ కార్యక్రమాన్ని వారు జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, విద్యార్థులు, యువకులు ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహించడం మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా, చదివే విద్యా దేశం కోసం ఉపయోగపడే విధంగా, చదివిన చదువు ద్వారా ఈ సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశం కోసం, ధర్మం కోసం, ఆరోగ్యకరమైన భారతదేశం ఉండాలని విద్యార్థులు యువకులు, ప్రజలు ఆరోగ్యకరంగా ఉండాలని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా విశ్వహిందూ పరిషత్ సహ కార్యదర్శి మల్యాల రవి, నర్సంపేట అధ్యక్షులు చోల్లేటి జగదీశ్వర్, కార్యదర్శి వేల్పుల శ్రీధర్, బజరంగ్ దళ్ వరంగల్ జిల్లా కన్వీనర్ ఆదిత్య సాయి, నర్సంపేట కన్వీనర్ మేరుగు శోభన్, సురక్ష ప్రముఖ్ చరణ్ సాయి, సహ ప్రముఖ్ సాయి, బలోపాసన ప్రముఖ్ ప్రేంచంద్, గో రక్ష దళ్ రాజు, నాగార్జున, నరేందర్ కుమార్, హరీష్, బజరంగ్ దళ్ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుచేయాలి

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: ఎన్నికల ప్రణాళికలో కాంగ్రెస్ పార్టీ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు రాష్ట్ర ప్రభుత్వం అమలుచేయాలని కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవాల సందర్భంగా కల్లుగీత వృత్తిలో ఉపాధి అంశంపై జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర సదస్సు నిర్వహించి ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు ఇప్పటికే రెండుసార్లు వినతిపత్రం అందించడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోకు కనకారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు, రాష్ట్ర గౌరవ సలహాదారులు భీమగోని చంద్రయ్య, పాపన్న ట్రస్ట్ చైర్మన్ రామస్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు సట్ల ప్రభాకర్, నాగన్న, రాజయ్య, గోపా జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫామ్ అందజేత



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: పారిశుద్ధ్య కార్మికులు డ్రెస్ కోడ్‌ను పాటించడం వల్ల తమ విధులు నిర్వహించే ప్రాంతాల్లోని ప్రజల్లో మీరు చేస్తున్న పనులకు గుర్తింపు లభిస్తుందని 40వ డివిజన్ కార్పోరేటర్ మరుపల్ల రవి అన్నారు. శనివారం కరీమాబాద్ ఎస్‌కే గౌడ్ కళా భవన్‌లో మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో డివిజన్‌లోని పారిశుద్ధ్య కార్మికులకు కార్పోరేటర్ మరుపల్ల రవి చేతుల మీదుగా ఆడవారికి రెండు చీరెలు, మగవారికి రెండు డ్రెస్‌లు అందచేశారు. మహా నగర పాలక సంస్థ నుంచి వచ్చే వస్తువులు సరిగా అందడం లేదని దీని వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని పారిశుద్ధ్య కార్మికులు తెలుపగా కార్పోరేటర్ మరుపల్ల రవి స్పందించి చలి వానల నుంచి, ఎండ వేడిమి తట్టుకొని పనులు చేసే పారిశుద్ధ్య కార్మికులకు మహా నగర పాలక సంస్థ రెయిన్ కోట్లు, ఆప్రాన్, బూట్లు, గ్లౌజులు, ఇతర వస్తువులు ఇప్పించడానికి అధికారుల దృష్టికి తీసుకవస్తానని కార్పోరేటర్ రవి అన్నారు. ఈ కార్యక్రమంలో జవాన్ పోలెపాక కొమురెల్లి, ప్రశాంత్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## బిట్స్‌లో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్



ప్రజాపక్షం/నర్సంపేట : ఐఒటి అప్లికేషన్స్ అండ్ సెన్సార్ నెట్వర్క్స్, థియరిటికల్ అండ్ ప్రాక్టికల్ అప్రోచెస్ అనే అంశంపై ఎఐసిటిఇ అటల్ స్పాన్సర్డ్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌ను నవంబర్ 18 నుండి 30, 2024 వరకు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం (ఇఇఇ) బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌కళాశాలలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన దాదాపు 50 మంది అధ్యాపకులు చురుకుగా పాల్గొన్నారు, వారు ఈవెంట్ అంతటా లోతైన సాంకేతిక సెషన్లలో నిమగ్నమయ్యారు. ఈ కార్యక్రమంలో బిట్స్ చైర్మన్ డాక్టర్ ఎ. రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వి. ఎస్. హరిహరన్, డీన్ వి. నారాయణ, ఈఈఈ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ ఎస్. మల్లికార్జున రెడ్డి, కోఆర్డినేటర్లు శరవణన్, శ్రీధర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం అందించకపోతే చర్యలు

ప్రజాపక్షం/కమలాపూర్: గురుకుల పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికమైన ఆహారాన్ని అందించి వారి అభివృద్ధికి అధ్యాపక బృందం పని చేయాలని, లేని యెడల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర విద్యా కమీషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వర రావు హెచ్చరించారు. కమలాపూర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను రాష్ట్ర విద్యా కమీషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వర రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని డైనింగ్ హాల్ కు వెళ్ళి విద్యార్థులు భోజనం చేస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. వంట గది, స్టోర్ రూం, వండిన ఆహార పదార్థాలను, కూరగాయలు, బియ్యంను నిశితంగా పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం మెస్ చార్జీలు పెంచి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుందని అన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు అధ్యాపకుల చేతుల్లోనే ఉందని స్పష్టం చేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ డా. రవీందర్, డిప్యూటీ వార్డెన్ సరితా బాయి తో విద్యార్థులకు అందించే భోజన మెనూ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచి, శుచికరమైన పౌష్టికహారాన్ని అందించాలని సూచించారు. తాను స్వయంగా భోజనం చేసి బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు.తనిఖీల్లో భాగంగా ఆయన వెంట హన్మకొండ జిల్లా డిఈవో వాసంతి, బిసి సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామ్ రెడ్డి, ఐసిడిఎస్ జిల్లా ఉన్నతాధికారి రమాదేవి, ఎంపిడివో బాబు, ఎంఈవో రామ్ కిషన్ రాజు, బిసి సంక్షేమ శాఖ మైనార్టీ సంక్షేమ శాఖ, ఎంపివో రవి, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కాసీంపూర్ తాండ పంచాయతీని మరింత అభివృద్ధిలో తీసుకెళ్తా



ప్రజాపక్షం/నిజాంపేట్: నిజాంపేట మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామపంచాయతీ నుండి కాసీంపూర్ తాండ గ్రామ పంచాయతీకి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని గ్రామ యువ నాయకుడు లౌడ్య రామచందర్ నాయక్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెదక్ యంగ్ డైనమిక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో గ్రామానికి 20 లక్షల సిసి రోడ్డు మంజూరు చేయడం జరిగిందని, అలాగే 3లక్షల 86 వేల వ్యయంతో స్కూల్ పనులు చేపట్టామన్నారు. కాసీంపూర్ తాండ గ్రామం నుండి తిప్పనుగుల్ల గ్రామం వరకు బీటీ రోడ్డు కొరకై ఒక కోటి 60 లక్షల రూపాయలు మంజూరు కాగా ఎమ్మెల్యే చేతుల మీదుగా పనులు కూడా ప్రారంభమయ్యాయని తెలిపారు. గ్రామానికి గ్రామాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ చిన్నతనంలోనే సేవా కార్యక్రమాలతో ముందుకెళ్తున్న రామచందర్ నాయక్, నిరుపేదలు గుడిసెలో నివసిస్తున్న వారికి టార్పాల్లీలను అందజేస్తూ ప్రజలను మన్ననలను పొందుతూ ముందుకు సాగుతున్నాడు. రానున్న స్థానిక ఎన్నికలలో సర్పంచ్ బరిలో ఉంటున్న రామచందర్ నాయక్ గ్రామంలో గ్రామస్తుల మద్దతు ఉండడం గ్రామంలో అనేక అభివృద్ధి పనులు జరగాలని కృషినిత్యంతో ఉండడం తండావాసులు రామచందర్ నాయక్ ను గెలిపించుకుంటారని ఆత్మవిశ్వాసం తో ఉన్నారు. గ్రామంలో యువత కూడా అతనికి మొగ్గు చూపడం జరుగుతుంది.

## మల్లన్న స్వామిని దర్శించుకున్న 'కుడా' చైర్మన్



ప్రజాపక్షం/వర్ధన్నపేట: ఐనవోలు మల్లికార్జున స్వామి ని శనివారం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ, కూడా, చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. వీరిని దేవాలయ కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వరరావు ఆలయ మర్యాదలతో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేవాలయంలో గతంలో నిర్మాణ దశలో ఆగిపోయిన కళ్యాణమండపం, డార్మెటరీ హాల్ నిర్మాణం పూర్తి చేయుటకు నిధులు మంజూరు చేయించవలసినదిగా కోరారు. సానుకూలంగా స్పందించి నిర్మాణం చేయుటకు తన వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులతో పాటు పూజారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న 'కుడా' చైర్మన్



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: వరంగల్ మహా నగరంలోని భద్రకాళి దేవస్థానానికి శనివారం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ(కుడా)చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన కుడా చైర్మన్‌కు ఆలయ ఈవో శేషుభారతి, అర్చకులు మంగళవాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో అర్చకులు, వేదపండితులు ప్రముఖులకు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాలు బహూకరించి ప్రసాదం అందచేశారు.

## సిఎం కప్ క్రీడలకు పటిష్టమైన ఏర్పాట్లు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** పట్టణంలోని ధర్మకంచ మినీస్టేడియంలో సీఎం కప్ క్రీడల నిర్వాహణకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తెలిపారు. శనివారం సంబంధిత అధికారులతో కలిసి మున్సిపల్ స్టేడియాన్ని సందర్శించిన అనంతరం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ డిసెంబర్ 7వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఈ క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట వెంకట రెడ్డి, వెంకటేశ్వర్లు, హుస్సేన్, తదితరులు న్నారు.

## గిరిజన గురుకుల కళాశాల తనిఖీ

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని గూడూరు గ్రామంలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల కళాశాలను తహాశిల్దార్ శ్రీనివాస్ శనివారం తనిఖీ చేశారు. అనంతరం కళాశాలలో ఆయన భోజనం చేశారు. ఈ సందర్భంగా తహాశిల్దార్ మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారం రుచికరంగా అందించండం అభినందనీయమన్నారు. ఆయన వెంట కళాశాల ప్రిన్సిపల్ రేణుక రాథోడ్, ఆర్ఐ రాకేష్, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

## అంటరానితనాన్ని పారద్రోయాలి

**ప్రజాపక్షం/గణపురం:** అంటరానితనాన్ని పారద్రోయాలని తహసిల్దార్ సత్యనారాయణ స్వామి పేర్కొన్నారు. శనివారం గణపురం మండలంలోని బుద్ధారం గ్రామంలోని ఎస్సి కాలనీలో ఎంపీడీవో ఎల్ భాస్కర్ ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా తహాసిల్దార్ సత్యనారాయణ స్వామి మాట్లాడుతూ, గ్రామాల్లో దళితులపై జరుగుతున్న దాడులు అంటరానితనాన్ని పారద్రోసేందుకే గ్రామాల్లో పౌర హక్కుల దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు.లైంగిక వేధింపులు,కిడ్నాప్ లు అరికట్టేందుకు ఈ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామన్నారు. ఈ సమావేశాల ద్వారా ప్రజలు చైతన్యవంతులై వారి హక్కులను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెండో ఎస్ఐ బాలు నాయక్, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఆశా వర్కర్లు,అంగన్వాడీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## యాసంగి పంట సాగు వేయవద్దు



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలంలోని బుద్ధారం వంగపల్లి వాణి చెరువు ఆయకట్టు రైతులు, కేశవాపూర్ రైతులు యాసంగి పంట సాగు చేయవద్దని ఐబి ఏఈ సమ్మరావు ఒక ప్రకటనలో తెలిపారు. రామప్ప చెరువు నుండి ఫీడర్ ఛానల్ పనులు జరుగుతున్న కారణంగా రైతులు వరి పంటలు వేయవద్దన్నారు. రామప్ప చెరువు నుండి ఘనప సముద్రం చెరువులోకి నీటిని మళ్లించేందుకు ఫీడర్ ఛానల్ పనులు ప్రారంభం అవుతున్నాయి అన్నారు. 2025 క్రాప్ కు హాలిడే ప్రకటించాలని రైతులకు సూచించారు. ఈ విషయంగా రైతులందరూ పంట పొలాలు వేయకుండా సహకరించాలని తెలిపారు.

# ఘనంగా వరంగల్ నిట్ స్నాతకోత్సవం



**ప్రజాపక్షం/కాజీపేట :** నిట్ వరంగల్ 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా డిఆర్డీఓ ఛైర్మన్ డాక్టర్ సమీర్ కామత్ హాజరై 1875 మంది విద్యార్థులు డిగ్రీలు ప్రదానం చేశారు. వీరిలో 11 మంది విద్యార్థులు బంగారు పతకాలు అందుకున్నారు. ఈ సందర్భంగా అనంతరం ఎన్ఐటీ వరంగల్ చైర్పర్సన్, డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి కాన్వొకేషన్ నివేదికను సమర్పించారు. ఈ కాన్వొకేషన్లో 1875 విద్యార్థులు పట్టాలు అందుకోనున్నట్లు ఆయన తెలిపారు. "కాన్వకేషన్ అనేది గ్రాడ్యుయేషన్ ఇది విద్యార్థులు, తల్లిదండ్రుల కలలు కనే కార్యక్రమం అని, గ్రాడ్యుయేషన్ విద్యార్థులు సామాజిక సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను అందించడం ద్వారా మన పౌరుల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి కృషి చేయాలి" అని అన్నారు. తను గత ఒక సంవత్సరం ఇన్స్టిట్యూట్ యొక్క ముఖ్యాంశాలను అందించారు.ఈ విద్యా సంవత్సరం నుండి, పీజీ, పిహెచ్ డి విద్యార్థులకు ఉత్తమ థీసిస్ అవార్డులు ఏర్పాటు చేయబడ్డాయని,ఇన్స్టిట్యూట్ 54.72 కోట్ల విలువైన ప్రాజెక్ట్లు, 4.19 కోట్ల విలువైన కన్సల్టింగ్ గ్రాంట్లను పొందిందని,ఇన్స్టిట్యూట్ గ్రాంట్లు అందించడం, పరిశ్రమలతో సహకారాన్ని ప్రోత్సహించడం ద్వారా స్టార్టప్లను ప్రారంభించేందుకు అధ్యాపకులు, విద్యార్థులను ప్రోత్సహిస్తోందన్నారు.క్యాంపస్ ప్లేస్మెంట్ల ద్వారా మా విద్యార్థులను ఎంపిక చేయడానికి 300 ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన కంపెనీలు మా క్యాంపస్ని సందర్శించాయని, గతేడాది అత్యధికంగా 88 లక్షల ప్యాకేజీ అందించారిన ఆయన తెలిపారు. డాక్టర్సమీర్ వి కామత్ తన స్నాతకోత్సవ ప్రసంగంలో గ్రాడ్యుయేట్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థలలో ఒకదాని నుండి గ్రాడ్యుయేట్ అవటం అదృష్టం అని, దేశ నిర్మాణానికి సహకరించే బాధ్యత కూడా మీపైన ఎక్కువగా ఉంటుందని విద్యార్థులను ఉద్దేశించి చెప్పారు.అంతకుముందు, డాక్టర్ సమీర్ వి కామత్, ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, డైరెక్టర్,ఇన్స్టిట్యూట్ నిర్వాహకుల సమక్షంలో, ఇన్స్టిట్యూట్ హెల్త్ సెంటర్ను ప్రారంభించారు. 10 పడకల ఎమర్జెన్సీ వార్డు, లాబొరేటరీ, ఫిజియోథెరపీ, ఫార్మసీ బ్లాక్ లో ఉంటాయి. ఈ సౌకర్యం ఇన్స్టిట్యూట్లోని విద్యార్థులకు, సిబ్బందికి ప్రయోజనకరంగా ఉంటుందని వారు తెలిపారు

## యూనిఫారాన్ని ధరిస్తున్నందుకు అందరం గర్వపడాలి





**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** పోలీస్ ఉద్యోగంలో చేరి ఖాకీ యూనిఫారాన్ని ధరిస్తునందుకు మనమందరం గర్వపడాలని వరంగల్ పోలీస్ కమిషనర్ నూతన పోలీస్ కానిస్టేబుళ్ళకు సూచించారు. తొమ్మిది నెలల పూర్తిచేసుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించేందుకుగాను నూతనంగా బాధ్యతలు చేపట్టిన 578 పోలీస్ కానిస్టేబుళ్ళతో వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం సమావేశమయ్యారు. ఇటీవల వివిధ పోలీస్ శిక్షణ కేంద్రాల్లో శిక్షణ పూర్తి చేసుకున్న 376 మంది సివిల్ కానిస్టేబుళ్ళు ఇందులో పురుషులు 244 మంది కాగా, 123 మంది మహిళా పోలీస్ కానిస్టేబుళ్ళు వున్నారు. అలాగే శిక్షణ పూర్తి చేసిన వారిలో ఆర్మూడు రిజర్వ్ విభాగానికి చెందిన మొత్తం 211 మందిలో 168 పురుషులు కాగా, 43 మంది మహిళ ఆర్మూడ్ రిజర్వ్ కానిస్టేబుళ్లు వున్నారు. ఈ సందర్భంగా 376 మంది సివిల్ పోలీస్ కానిస్టేబుళ్ళకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లకు కేటాయిస్తు వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసారు. ఇందులో సెంట్రల్ జోన్ పరిధిలో 145 మంది కానిస్టేబుళ్ళు, వెస్ట్జోన్కు 119 మంది, ఈస్ట్ జోన్ పరిధిలో 68 కానిస్టేబుళ్ళు కాగా, మరో ఐదుగురు కానిస్టేబుళ్ళను ఇతర విభాగాలకు కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన పోలీస్ కానిస్టేబుళ్ళను ఉద్యేశిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించే అవకాశం కేవలం పోలీసులకు మాత్రమే సాధ్యమని, ఈ పోలీస్ ఉద్యోగం ద్వారా ప్రజలకు మంచి చేయడం ద్వారా మీపై ప్రజలకు గౌరవ మర్యాదలు పెరగడంతో పాటు, మీకు ఆత్మ సంతృప్తి కలుగుతుందని. మీరు నిర్వర్తించే విధులతో సమాజంలో భరోసా కలిగితే పోలీసులు కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయని, విధి నిర్వహణలో ఎన్నిఒతిళ్ళు వచ్చినే కంగారు పడకుండా ఓర్పు, సహనంతో విధులు నిర్వహించాలి. శాఖ పరమైన ఎలాంటి సమస్యలు వుంటే అధికారుల దృష్టికి తీసుకవస్తే వాటిని అధికారులు పరిష్కరిస్తారని పోలీస్ కమిషనర్ నూతన కానిస్టేబుళ్ళ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డిసిపిలు రవి, సురేష్కుమార్, ఏ.ఓ రామకృష్ణ, ఏసిపి అనంతయ్య, ఆర్.ఐలు స్పర్జన్రాజ్, శ్రీనివాస్, శ్రీధర్తో పాటు పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

## పేదోడి కష్టమే నా వృత్తి..ప్రజల అభివృద్ధే నా వ్యాపారం





**ప్రజాపక్షం/చిట్యాల:** పేదోడి కష్టమే నా వృత్తి నియోజకవర్గ ప్రజల అభివృద్ధే నా వ్యాపారం అంటూ తప్పు చేస్తే ప్రశ్నించండి అభివృద్ధికి సహకరించండి అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని నైన్పాక గ్రామంలో కోటి పది లక్షలతో నూతనంగా నిర్మించిన 33/ 11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని, ఒడితల గ్రామంలో నూతనంగా నిర్మించబోతున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో ఎంఎల్ఏ జిఎస్ఆర్ శనివారం శంకుస్థాపన, ప్రారంభోత్సం చేశారు. అనంతరం భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్తన్న మాట్లాడుతూ నైన్ పాక సబ్ స్టేషన్ లో మొత్తం మూడు ఫీడర్లు నైన్పాక, చైన్పాక, వరుకోల్పల్లి కి నిరంతర విద్యుత్ సౌకర్యం అందుతుందని, కోతలు లేని నాణ్యమైన విద్యుత్ను అందించడమే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. తప్పు చేస్తే ప్రశ్నించండి పనిచేస్తే కలిసి రండి అభివృద్ధికి సహకరించండి అంటూ కోరారు. అభివృద్ధి తప్ప అన్యాయానికి తావు లేకుండా నిజాయితీగా పాలన చేస్తామని, భూకబ్జాలు లేకుండా దోపిడిదారుల గుండెల్లో గునుపమవుతామని కలిసి పనిచేస్తాం కదలి రండి అంటూ దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో కరెంట్ అధికారులు ఎస్సీ మట్సార్ నాయక్, స్థానిక ఏఈ శ్రీధర్, అధికారులు సిబ్బంది, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, కార్యదర్శి గడ్డం కొమురయ్య, టౌన్ అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య, చిలుకల రాయకొమురు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ ఏకు రవీందర్, ఓరం సమ్మయ్య, కామిడీ రత్నాకర్ రెడ్డి, నక్క భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల జిల్లా నాయకులు, కార్యకర్తలు గ్రామాల రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ చేసిన ఉద్యమాలతోనే కోచ్ ఫ్యాక్టరీ సాధ్యమైంది

**ప్రజాపక్షం/కాజీపేట :** బిఆర్ఎస్ పార్టీ చేసిన చేసిన ఉద్యమాలతోనే కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ వచ్చిందని తెలంగాణ ప్రభుత్వ మాజీ చీఫ్విప్ , మాజీఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్ అన్నారు. శనివారం కాజీపేట రైల్వే జంక్షన్ ముందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాజీపేట ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన కోచ్ ఫ్యాక్టరీ బిఆర్ఎస్ పార్టీ కృషి వల్లనే సాధ్యమైందని కాని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెలలు ఎంపిలు తమ వల్లనే కోచ్ ఫ్యాక్టరీ వచ్చిందంటే ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. బోడగుట్టకు ఫుట్ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని, వెంటనే డివిజన్ ఏర్పాటు చేసి, కోచ్ ఫ్యాక్టరీలో స్థానిక యువతకు 60 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ మంజూరి చేయాలని కోరుతు గతంలో 40 రోజులుగా దీక్షలు చేసిన అఖిలపక్షం చైర్మన్ సుంచు కృష్ణను అభినందిస్తు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్రావు, సంకు నర్సింగరావు, బిఆర్ఎస్ నాయకులు నార్లగిరి రామలింగం, గబ్బెట శ్రీనివాస్, శిరుమల్ల దశరథం , కాటపుర్ రాజు, దువ్వ కనుకరాజు, పాలడుగుల శివకుమార్, ఎండి అఫ్జల్, ఎండి సోని, కొండ్ర శంకర్, ఎస్డి సర్వర్, ఎస్కె మహముద్, రవిందర్, రవి, నరహరి తదితరులు పాల్గొన్నారు

## మండల వ్యాప్తంగా బంద్ విజయవంతం

**ప్రజాపక్షం/వెంకటాపూర్ ( రామప్ప) :** విద్యార్థుల ప్రాణాలతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని ఎస్ఎఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యులు దీకొండ భరత్ అన్నారు. మండలంలో శనివారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజుల నుండి రాష్ట్రంలో గురుకులాలలో ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయి చనిపోతూ ఉంటే ఒక మంత్రి కూడా ముఖ్యమంత్రి కూడా అధికారులు కూడా పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో వరుస ఘటనలతో విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతూ ప్రాణాలు పోతున్నాయి ఇంత జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీసానికి స్పందించడం కూడా లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి పాఠశాలలో సంక్షేమ వసతి గృహాలు గురుకులాలు సమస్యలతో విద్యార్థులు సతమతం అవుతున్న వారి సమస్యలను పరిష్కరించేవారు లేరన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మాజీ ఎస్ ఎఫ్ ఐ నాయకులు రాములు , మండల నాయకులు నరేష్,సాయితేజ, కిరణ్,లక్మినారాయణ,బాగ్య కిరణ్,ప్రేమ్ చంద్ నాయక్,సాయిరాం,చంద్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయమా,మద్యం సేవించే ప్రదేశమా..?

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** దేవాలయమ మద్యం సేవించే ప్రదేశమ అని గ్రామంలోని ప్రజలు యువకులు, ఆరోపిస్తున్నారు.





వివరాలలోకి వెళ్లి తే మండల కేంద్రంలోని, పోచమ్మ దేవాలయం వద్ద, కొందరు ఆకతాయిలు, నిత్యం పూజించే, దేవాలయం వద్ద, మద్యం సేవించి, దేవుడనే భక్తి లేకుండా, విచ్చలవిడిగా దేవాలయంలో మద్యం సేవించి, కాళీ సీసాలను, వదిలేసిన సంఘటన నెలకొన్నది. గ్రామంలోని ప్రజలు, ఈ విషయాన్ని గమనించి, దేవాలయంలో చుట్టుపక్కల, ఆకతాయిలను మద్యం సేవించకుండా, తగు చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ సిబ్బందిని కోరుచున్నారు. ఇలాంటి ఆకతాయిల పనులు, మానివేసుకొని, దేవాలయంలో, మద్యం సేవించకుండా, దేవిని భక్తి పర్వంతో, నిత్యం పూజలు చేస్తే, గ్రామ ప్రజలు, ఆకతాయిల కుటుంబ సభ్యులు, సుఖ సంతోషాలతో జీవిస్తారని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. ఈ విషయంపై, గ్రామ పంచాయతీ అధికారి వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరుకుంటున్నారు.

## టీజీఐఐసి చైర్మన్ తూర్పు నిర్మలకు వినతి



**ప్రజాపక్షం/సదాశివపేట:** టీజీఐఐసి చైర్మన్ తూర్పు నిర్మల జయప్రకాశ్‌రెడ్డికి సదాశివ పేట పట్టణ పద్మశాలి కుల సంఘం సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. వీరు వినతి పత్రంలో ఆచార్య శ్రీ కొండ లక్ష్మ ణ్ బాపూజీ విగ్రహమును సదాశివపేట పట్టణంలో శివశక్తి లాడ్జీ పక్కన దుర్గమ్మ మందిరమునకు వెళ్లే కందకం రోడ్డు జంక్షన్ లో ఏర్పాటు చేయుటకు స్థలము గురించి తూర్పు నిర్మల జయప్రకాష్ రెడ్డిని కోరారు. ఆమె సానుకూలంగా స్పందించి త్వరగా జరిగేటట్లు చూస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం ,ప్రధాన కార్యదర్శి ,నక్క ప్రభాకర్, గుణాల సంజీవ్ బిట్ల ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ డిపార్ట్మెంట్ తహసీల్దార్లకు మెమోరండం



**ప్రజాపక్షం/సదాశివపేట :** సదాశివపేట మండలంలో వెల్టూరు గ్రామానికి సంబందించిన రైతులు వెల్టూరు గ్రామ శివారులోని సర్వే నెంబర్ వ421,425,426,427,435,436 గల సర్వే నెంబర్లలో జి. గ్రూప్ శుభ గృహ ఇన్ఫ్రా పేరు గల వెంచర్లో చోట వాగు ఎన్నో ఏళ్ల నుండి ప్రవహిస్తుంది. వెంచర్ యాజమాన్యం ప్రస్తుతం సొటవాగు ఈ పేరు గల వెంచర్లో మద్యలో ఉన్నందున వల్ల దానిని దారి మళ్లిస్తున్నారు. కావున భవిష్యత్తులో ఆ శివారులోని భూములు పంటలు నష్టమయ్యే ప్రమాదం ఉన్నందున తగు చర్యలు తీసుకోగలరని వెల్లూరు గ్రామ రైతులు , వెంకటేశం, బాలయ్య, విఠల్, మల్లేశం, రాజు , శంకరయ్య, గొల్ల నవీన్, కుమార్ శేఖర్ , గౌడ్ సిద్దన్న మల్లేపల్లి మల్లేశం, కొత్తగొళ్ల మల్లేశం, ఎం వెంకటేశం, చాకలి వెంకటేశం, నీరడి నాగేష్, తదితరులు మనవి చేయుచున్నారు.

## పౌర హక్కుల పై అవగాహన




**ప్రజాపక్షం/రాయపర్తి:** పౌర హక్కులపై అందరూ అవగాహన కలిగి ఉండాలని తహసిల్దార్ ఎం శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని మైలారం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పౌర హక్కుల దినోత్సవం పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అందరూ సమానమేనని ఎవరి హక్కులకు భంగం కలిగించోద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చంద్రమోహన్, పంచాయతీ కార్యదర్శి విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి సీతక్క



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధిః** హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తన స్వగృహంలో మంత్రి సీతక్క ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌తో శనివారం కలిసి నియోజకవర్గంలో కొత్తగా మల్లంపల్లి మండలాన్ని ఏర్పాటు చేసినందుకు గాను శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఆనాడు టిపిసిసి అధ్యక్షుడి హోదాలో పాదయాత్ర సందర్భంగా రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే మల్లంపల్లి మండలంగా ప్రకటించడం సంతోషకరమని అదేవిధంగా ములుగు నియోజకవర్గం పర్యాటక ప్రాంత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వానికి యునెస్కో గుర్తింపు పొందిన రామప్పకు రూ.73 కోట్ల 47లక్షలు మంజూరు చేయించడం జరిగిందని, అదేవిధంగా నిరుపేద కుటుంబాలకు ఐటిడిఏల ద్వారా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని పేద ప్రజల పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అమితమైన ప్రేమ ఉందని మంత్రి సీతక్క అన్నారు.

## ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వీక్లీ పరేడ్

### పోలీస్ శాఖలో ఫిజికల్ ఫిట్నెస్ చాలా కీలకం



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వీక్లీ పెరెడ్ అవరమని పోలీస్ శాఖలో ఫిజికల్ ఫిట్నెస్ చాలా కీలకం జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు నూతనంగా నియమించబడిన ఏఆర్,సివిల్ కానిస్టేబుల్స్‌కు ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వీక్లీ పరేడ్‌ను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. పిట్నెస్ ను కాపాడుకోవాలని ,శారీరకంగా ,మానసికంగా ఫిట్‌గా ఉన్నప్పుడే ఏలాంటి పరిస్థితులల నైనా తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించగలమన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని ఆపదల స్టేషన్ కు వచ్చిన వారికి మీ మాటతీరు వారలో ఒక భరోసా కల్పించాలన్నారు. మీ యొక్క ప్రవర్తన ప్రజలలో పోలీస్ యొక్క ఇమేజ్ పెంచే విధంగా ఉండాలన్నారు. వీక్లీ ప్రాతిపాదికన నిర్వహిస్తున్న ట్రైనింగ్ కార్యక్రమంలో పోలీస్ శాఖ పని తీరు వివిద సెక్షన్స్, వర్టికల్స్ ,నూతన చట్టాల గురించి వివరించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు అన్ని విభాగాల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండి ఏలాంటి నిధులనైనా సమర్థవంతంగా నిర్వహించేందుకు సిద్దంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. పోలీస్ స్టేషన్ నందు సీనియర్స్ తో ,అధికారులతో మర్యాదగా నడుచుకోవాలని అధికారులు చెప్పిన విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. సిబ్బంది ప్రతి ఒక్కరు కూడా తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్ హెడ్ క్వార్టర్స్ నందు నివాసం ఉండాలని 24'' 7 అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. చెడు అలవాట్లకు ,బానిసలు కాకూడదని విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసి ఇటు పోలీస్ శాఖకు అటు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నానని అదే విధంగా .జిల్లా పోలీస్ శాఖలో చేరుతున్న సిబ్బంది అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవరావు, ఆడ్మినిస్ట్రేటీవ్, అదికారి ఇ కళ్యాని పటాన్‌చెరు డిఎస్పీ రవీందర్‌రెడ్డి , ఎస్‌బీ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ ఆర్ఐలు రామరావు, రాజశేఖర్ రెడ్డి, డానియల్, శ్రీనివాస్ ,జిల్లా ఇన్స్పెక్టర్ సబ్ ఇన్స్పెక్టర్స్ , ప్లటూన్ ఇంచార్జీ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై సీఎం,మంత్రుల వద్దకు వెళ్తా..



**ప్రజాపక్షం/చేర్యాల:** చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి,మంత్రుల వద్దకు సైతం జేఏసీ నాయకులను తీసుకోని వెళ్ళి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అయ్యే విధంగా కృషి చేస్తానని జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు.శనివారం జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక అంగడి బజారు వద్ద ప్రజా సంకల్ప దీక్షను చేర్మెన్ రాగమళ్ళ పరమేశ్వర్ అధ్యక్షతన చేపట్టగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొమ్మూరి హజరై పాల్గొని డా.అంబేద్కర్,ప్రొ.జయశంకర్ విగ్రహలకు పూల మాలలు వేసి నివాలులర్పించారు.అనంతరం వారు మాట్లాడారు.గతంలో చేర్యాల అన్ని రంగాల్లో ముందుండేదని తెలంగాణ ఉద్యమమం చేర్యాల నుండి మొదలై తారా స్థాయికి చేరుకుందని గుర్తు చేశారు.10 సంవత్సరాల పాలనలో కేసీఆర్ చేసిందేమి లేదని అన్నారు.చేర్యాల నియోజకవర్గం కోసం తాను పోరాటం చేశానని పొన్నాల లక్ష్మయ్య,వినోద్ కుమార్‌లు డిలిమిటేషన్ కమిటీలో ఉండి పట్టించుకోలేదని విమర్శించారు.చేర్యాలను జనగాలో కలిపింది వారిద్దరేనని తన ఏదుగుదలను చూసి ఈ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేశారని అన్నారు.అప్పుడు ఎమ్మెల్సీగా ఉన్న నేటి ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి సీఎం కేసిఆర్‌కు దగ్గరగా ఉన్న ఎందుకు చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా చేయలేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన పనులకు కొబ్బరి కాయాలు కొట్టి ప్రారంభించడం సిగ్గు చేటని అన్నారు.డివిజన్ ఏర్పాటుకు అందరు ఒకటి కావాలని తాను అన్నా పార్టీను ఆహ్వానిస్తున్నానని అలా అయితే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు సులభమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్,చేర్యాల మండల కార్యదర్శి అందె అశోక్,మద్దూర్ మాజీ జడ్పీటీసీ గిరి కొండాల్ రెడ్డి,దాసరి కళావతి,ఆగం రెడ్డి,కొమ్ము నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయోత్సవాలకు బిజెపి నిరసన కార్యక్రమాలు

**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాల పేరుతో ప్రభుత్వం జరుపుతున్న కార్యక్రమాలకు దీటుగా భారతీయ జనతా పార్టీ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఒకటో తేదీ నుంచి 5వ తేదీ వరకు చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని ఆరు గ్యారెంటీలకు పేరుతో ప్రజలను నిండా ముంచిందని మహేందర్ రెడ్డి ఆరోపించారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే ఎన్నో హామీలను గుప్పించి ఎన్నికల్లో గెలిచి ఇప్పటివరకు ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని మహేందర్ రెడ్డి అన్నారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు నిరందిస్తామని చెప్పిన ఎమ్మెల్యే ఇప్పటివరకు అటువంటి కార్యక్రమం చేపట్టలేదని, ఆకేరు వాగుపై చెక్ డాం పునరుద్ధరణ శాశ్వతంగా చేపట్టకుండా తాత్కాలిక మరమ్మతులు చేసి చేతులు దులుపుకున్నారని అదే విధంగా వర్ధన్నపేట కోనారెడ్డి చెరువు ఆక్రమణకు గురి అవుతున్న వారిపై చర్యలు తీసుకోకుండా నిద్ర మత్తులో ఉన్నారని అందువల్ల నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామని అన్నారు.

## ఆశాలకు పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలి



**ప్రజాపక్షం/నర్సంపేట :** ఆశలకు పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని, జాబ్ చార్ట్ ప్రకారమే పనులు చేయించాలి బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. ఆశ వర్కర్లకు గత సంవత్సరం నుండి పెండింగ్ లో ఉన్న లెప్రసి సర్వే , పల్స్ పోలియో, టిబి సర్వే డబ్బులు వెంటనే చెల్లించాలని కోరుతూ తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (బిఆర్‌టియూ అనుబంధ) సంఘం ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా డిఎంహెచ్‌ఓ సాంబశివరావుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఆశా వర్కర్ల అధ్యక్షురాలు కలువాల లలితలు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు ఇవ్వకుండానే మళ్లీ సర్వే చేయాలని చెప్పడం సరికాదని, సర్వే కు ఉపయోగించే రిజిస్టర్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. జాబ్ చార్ట్ లో లేని పనులను ఆశ వర్కర్లచే వైద్యాధికారులు చేపిస్తున్నారని తక్షణమే వాటిని నిలిపివేయాలని, సబ్ సెంటర్ డ్యూటీలు ఆశాల పరిధిలో లేకపోయినా ఒకవైపు డ్యూటీలు వేసి మరోవైపు సర్వేలు చేయాలని, ఫీల్డ్ లో ఉండాలని చెప్పటం వల్ల మానసిక పని ఒత్తిడికి గురవుతున్నారన్నారు. సబ్ సెంటర్ డ్యూటీ లు తమ పరిధిలోకి రాదని తేల్చి చెప్పిన ఆశా వర్కర్లకు జీతాలు చేయడం లేదని ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. ఇది ఇలానే మళ్లీ పునరావతమైతే డిఎంహెచ్ఓ ఆఫీసు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనిత, సంధ్య, మల్లీశ్వరి, శమ, సాలమ్మ, సునీత, మంజుల, రేఖా తదితరులుపాల్గొన్నారు

## గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా కొండపాక మండలం మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల అభివృద్ధి బాలుర గురుకుల పాఠశాల. జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ మనుచౌదరి శనివారం అకస్మికంగా సందర్శించారు. ఈ గురుకులంలో 500 మంది విద్యార్థులు చదువుతున్నారని, అద్దే భవనంలో కొనసాగుతుందని ప్రిన్సిపల్ కలెక్టర్‌కు వివరించారు. గురుకులంలోని కిచెన్‌షెడ్, కూరగాయల స్టోర్ గదిలో బియ్యం పప్పులు, ఇతర వంట సామాగ్రీ పాడవుకుండ సెప్టి మెజర్‌మెంట్స్ పాటించాలని సూచించారు.కాలం చెల్లిన సరుకులను బియ్యం నాణ్యతలో ఏలాంటిలో రాజీపడవద్దన్నారు. ఎట్టి పరిస్థితుల్లో మెనుప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. అలాగే విద్యార్థులకు రుచికరమైన వండాలని సూచించారు. సాయంత్రం స్నాక్స్‌లో భాగంగా అటుకులను రుచి చూసారు.అన్నం, కూరగాయలు, మెను ప్రకారం మాంసాహారం కూడ అందించాలన్నారు. వంటలో ఏలాంటి పొరపాట్లు రాకుండ వంట సిబ్బంది విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. చదువు విషయంలో ఏలాంటి చిన్న సమస్య ఎదురైన వెంటనే పరిష్కరించాలని ప్రిన్సిపాల్, ఇతర అధికారులకు ఆదేశించారు.

## యూనియన్ బ్యాంకు ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/చిట్యాల:** యూనియన్ బ్యాంకులో రైతులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బ్యాంక్ లో సీసీ కెమెరాల పనితీరును పర్యవేక్షించి ఆకస్మికతనికి చేయడం జరిగిందని భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు అన్నారు. భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ కారె ఆదేశాల మేరకు డిఎస్పి సంపత్ రావు శనివారం చిట్యాల మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ను స్థానిక పోలీసులతో కలిసి ఆకస్మిక తనిఖీ జరిపి బ్యాంకులో సీసీ కెమెరాల పనితీరును పర్యవేక్షించారు. డిఎస్పి మాట్లాడుతూ బ్యాంకులో ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా బ్యాంకులో బ్యాంకుకు సంబంధిత భద్రత నిగపై పరిశీలించి సీసీ కెమెరాలు పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ దగ్గు మలేష్ యాదవ్, ఎస్సై గన్నమనేని శ్రవణ్ కుమార్, బ్యాంకు మేనేజర్, బ్యాంక్ సిబ్బంది ఉన్నారు.